వైన్స్ షాపులో అగ్నిప్రమాదం

సుమారు రూ.9 లక్షల ఆస్తి నష్టం

నస్రుల్లాబాద్, ఆగస్టు 5 : మండలంలోని దుర్కి గ్రామంలో ఉన్న బాలాజీ వైన్స్ షాపులో సోమవారం ఉదయం షార్ట్ సర్క్యూట్‌తో అగ్ని ప్రమాదం జరిగినట్లు దుకాణం నిర్వాహకుడు సత్యనారాయణ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం ఉదయం 9 గంటల సమయంలో షార్ట్ సర్క్యూట్‌తో అగ్ని ప్రమాదం జరిగిందని తెలిపారు. అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని మంటలను ఆర్పివేసినట్లు తెలిపారు. సుమారు రూ.9లక్షల విలువైన మద్యం బాటిళ్లు పగిలిపోయినట్లు ఆయన చెప్పారు

ఓ ప్రేమ జంటకు వివాహం జరిపించిన వ్యాపార వేత్త

దుర్కి సోమలింగేశ్వ ఆలయంలో ప్రేమజంటకు వివాహం జర్పిస్తున్న దృశ్యం

నస్రుల్లాబాద్, ఆగస్టు 5 : నస్రుల్లాబాద్ మండలం దుర్కి సోమలింగేశ్వర ఆలయంలో సోమవారం ప్రేమ జంటకు ఓ వ్యాపార వేత్త వివాహం జరిపించారు. బాన్సువాడ పట్టణంలోని వెంటేశం అనే మేస్త్రీ వద్ద బిహార్ రాష్ట్రానికి చెందిన సుజిత్ అనే యువకుడు యూపీకి చెందన రామేశ్వరి అనే యువతి ఉపాధి నిమిత్తం బాన్సువాడ పట్టణానికి వచ్చి జీవిస్తున్నారు. వారిద్దరు ప్రేమించుకొని కొన్ని రోజుల క్రితం పారిపోయారు. వారిద్దరితో నచ్చజెప్పి పట్టణానికి పిలిపించి వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి వివా హం జరిపించారు.

మాదకద్రవ్యాలకు అలవాటు పడొద్దు

కామారెడ్డి, ఆగస్టు 5 : మాదకద్రవ్యాలకు అలవాటు పడొద్దని, వాటికి దూరంగా ఉండాలని ఇంపాక్ట్ సర్టిఫైడ్ ట్రైనర్ మోటివేషనల్ స్పీకర్ రమేశ్ చైతన్యం అన్నారు. జిల్లా కేంద్రంలోని గిరిజన బాలుర గురుకుల కళాశాల, పాఠశాలలో మాదకద్రవ్యాల నిర్మూలనపై సోమవారం అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తల్లిదండ్రులు కష్టపడి తన పిల్లల భవిష్యత్తు బాగుండాలని చదివిస్తుంటే యువత మాత్రం డ్రగ్స్ మత్తులో జీవితాలను నాశనం చేసుకుంటున్నారని అన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ అమర్‌సింగ్, అధ్యాపకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పెండింగ్‌లో ఉన్న జీతాలు చెల్లించాలి

బాన్సువాడ టౌన్, ఆగస్టు 5 : మూడు నెలలుగా పెండింగ్‌లో ఉన్న జీతాలను వెంటనే చెల్లించాలని ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు దుబాస్ రాములు అన్నారు. దవాఖానలో పనిచేసే కార్మికులకు జీతాలు చెల్లించాలని తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఆర్ఎంవో సుజాతకు సోమవారం వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సంతోష్ గౌడ్, కమర్‌అలీ, సురేఖ, సరోజ, ధనుంజయ్, రాజేశ్వరి, గంగవ్వ పాల్గొన్నారు.

రైలులో నుంచి జారిపడి వ్యక్తి మృతి

భిక్కనూరు, ఆగస్టు 5 : రన్నింగ్ ట్రైన్‌లో నుంచి జారి పడి ఒకరు వ్యక్తి మృతి చెందినట్లు రైల్వే ఎస్సై తావునాయక్ తెలిపారు. రైల్వే ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. భిక్కనూరు మండలం రామేశ్వర్‌పల్లి గ్రామ శివారులో గుర్తు తెలియని సుమారు 25 ఏండ్లు ఉన్న వ్యక్తి రన్నింగ్ ట్రైన్ నుంచి జారి పడి మృతి చెందినట్లు రైల్వే ఎస్సై తెలిపారు.

ఊరూరా 'స్వచ్ఛదనం- పచ్చదనం'

జుక్కల్‌లో మొక్కను నాటి నీళ్లుపోస్తున్న ఎమ్మెల్యే లక్ష్మీకాంతారావు

కామారెడ్డిలో జెండా ఊపి ర్యాలీని ప్రారంభిస్తున్న ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్‌అలీ

బాన్సువాడలోని వార్డుల్లో పర్యటిస్తున్న కాసుల బాల్‌రాజ్, పోచారం భాస్కర్‌రెడ్డి

- పాల్గొన్న కలెక్టర్, అదనపు కలెక్టర్లు, ప్రజాప్రతినిధులు, అధికారులు
- పలు గ్రామాల్లో విద్యార్థులతో కలిసి ర్యాలీలు

ఎల్లారెడ్డి నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్న ఆర్డీవో మన్నె ప్రభాకర్

నమస్తే తెలంగాణ యంత్రాంగం, ఆగస్టు 5: రాష్ట్ర ప్రభు త్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'స్వచ్ఛదనం–పచ్చదనం' కార్యక్రమం జిల్లాలో సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమాల్లో కలెక్టర్, ఎమ్మెల్యేలు, ఆర్డీవోలు, తహసీల్దార్లు, ఎంపీడీవోలు తదితరుల పాల్గొన్నారు. జుక్కల్ మండల కేంద్రంలో నిర్వహించిన 'స్వచ్ఛదనం – పచ్చదనం' కార్యక్రమంలో ఎమ్మెల్యే లక్ష్మీకాంతారావు, కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్ పాల్గొన్నారు. మొక్కలు నాటి నీళ్లుపోశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామాల్లో వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. దీనిపై గ్రామస్తులకు అవగాహన కల్పించాలన్నారు. అనంతరం మండలంలోని సోమూర్, తడిహిప్పర్గ గ్రామాల్లో ఎస్‌డీఎఫ్ నిధులతో సీసీరోడ్డు, పాఠశాల ప్రహరీ నిర్మాణ పనులకు భూమిపూజ చేశారు. కార్యక్రమంలో డీపీవో శ్రీనివాస్, ఎంపీడీవో రాణి పాల్గొన్నారు. ఎల్లారెడ్డి మండలం 31 గ్రామాల్లో నిర్వహించిన కార్యక్రమాల్లో పిచ్చిమొక్కలను తొలగించారు. ర్యాలీ నిర్వహించి పచ్చదనం, పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. గాంధారి మండల కేంద్రంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులతో కలిసి అధికారులు ర్యాలీ నిర్వహించారు. చద్మల్ చౌరస్తాలో మానవహారం ఏర్పాటు చేశారు. నాగిరెడ్డి పేట మండలంలోని 25 గ్రామ పంచాయతీలో స్వచ్ఛదనం, పచ్చదనం కార్యక్రమం నిర్వహించినట్లు ఎంపీడీ వో ప్రభాకర్ తెలిపారు. లింగంపేట మండలంలో ర్యాలీలు చేపట్టి, పంచాయతీల్లో గ్రామసభలు నిర్వహించారు. మండల కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి రాజు బాలుర ఉన్నత పాఠశాలలో మొక్కలు నాటారు. ఎల్లారెడ్డి పట్టణంలో నిర్వహించిన భారీ ర్యాలీలో ఆర్డీవో మన్నె ప్రభాకర్ పాల్గొన్నారు. జిల్లా కేంద్రంలో 'స్వచ్ఛదనం -పచ్చదనం'లో భాగంగా నిర్వహించిన ర్యాలీని ప్రభు త్వ సలహాదారుడు షబ్బీర్ అలీ జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఇందుప్రియ, వైస్ చైర్‌పర్సన్ ఉరుదొండ వనిత, మున్సిపల్ కమిషనర్ సుజాత, కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు. బాన్సువాడ మండలం లోని తాడ్కోల్ గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆర్డీవో రాథోడ్ రమేశ్ పాల్గొన్నారు. గ్రామస్తులు, ప్రజా ప్రతినిధులతో కలిసి రోడ్లను చీపుర్లతో శుభ్రం చేశారు. బాన్సువాడ మండలంలోని 25 పంచాయతీల్లో స్వచ్ఛదనం–పచ్చదనం కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు ఎంపీడీవో బషీరుద్దీన్ తెలిపారు. బీబీపేటతోపాటు పలు గ్రామాల్లో ర్యాలీ నిర్వహించా రు. రామారెడ్డిలో పంచాయతీ కార్యదర్శి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. నస్రుల్లాబాద్ మండలంలోని దుర్కి, నస్రుల్లాబాద్, మైలారం, నాచుపల్లి తదితర గ్రామాల్లో స్వచ్ఛదనం–పచ్చదనం కార్యక్రమం నిర్వహించారు. బాన్సువాడలోని 3, 4 వార్డుల్లో స్వచ్ఛదనం–పచ్చదనంలో భాగంగా నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాల్‌రాజ్, డీసీసీబీ మాజీ చైర్మన్ పోచారం భాస్కర్‌రెడ్డి పర్యటించారు. స్వచ్ఛదనం–పచ్చదనం కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. మున్సిపల్ చైర్మన్ గంగాధర్, నాయకులు డాక్టర్ అంజిరెడ్డి, ఎజాస్, కౌన్సిలర్లు హకీం, రుక్మిణి గైక్వాడ్, ఆమేర్, బాబా, వెంకటేశ్, కమిషనర్ శ్రీహరి రాజు తదితరులు ఉన్నారు. భిక్కనూరు, బస్వాపూర్ గ్రామాల్లో అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి సందర్శించి స్వచ్ఛ దనం–పచ్చదనంపై అవగాహన కల్పించారు. ఆయన వెంట ఇన్‌చార్జి ఎంపీడీవో రాజ్‌కిరణ్‌రెడ్డి తదితరులు ఉన్నారు. రాజంపేట మండలంలో నిర్వహించిన కార్యక్రమంలో అధికారు లు అవగాహన కల్పించారు. ర్యాలీ లు, శ్రమదానం, మొక్కలు నాటడం వంటి కార్యక్రమాలు చేపట్టారు.

గాంధారిలో మానవహారంగా ఏర్పడిన విద్యార్థులు, అధికారులు

లింగంపేటలో మొక్కలు నాటుతున్న అధికారులు

తాడ్కోల్‌లో చేపట్టిన ర్యాలీలో పాల్గొన్న ఆర్డీవో రాథోడ్ రమేశ్

ఆర్థికసాయం అందజేత

బీబీపేట్, ఆగస్టు 5 : బీబీపేట్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు రావర్తి అంజయ్య తల్లి చంద్రమ్మ(93) అనారోగ్యంతో మృతి చెందింది. ఆయన కుటుంబాన్ని మాజీ ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ పరామర్శించి రూ.10 వేల ఆర్థిక సహాయం చేశారు. కోనాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ చేప్యాల పాపయ్య(75) మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకొని వారి కుటుంబాన్ని మాజీ ప్రభుత్వ విప్ ఓదార్చి రూ.15 వేల ఆర్థికసాయం చేశారు. పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చినట్లు మాజీ జడ్పీవైస్ చైర్మన్ పరికి ప్రేమ్‌కుమార్ తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బాలామణి, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి దేవునిపల్లి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ సాయాగౌడ్, గ్రామ అధ్యక్షులు నర్సింహులు, యూత్ నాయకులు సంతోస్, పరశురావులు, రాజయ్య, నందు, గంగాధర్, హరీశ్ తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

కామారెడ్డి, ఆగస్టు 5 : జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గానికి చెందిన పలువురికి సీఎంఆర్ఎఫ్ చెక్కులను ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్ అలీ సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు అండగా ఉంటుందని అన్నారు. త్వరలోనే మూడో విడుత రెండు లక్షల రూపాయల రుణమాఫీ కూడా మొదలవుతుందని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పున్న రాజేశ్వర్, పండ్ల రాజు, శ్రీనివాస్, కారంగుల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

హత్యకేసులో ఒకరికి జీవితఖైదు

కామారెడ్డి, ఆగస్టు 5 : హత్యకేసులో ముద్దాయికి జీవితఖైదు, జరిమానా విధించినట్లు ఎస్సీ సింధుశర్మ సోమవారం తెలిపారు. ఇందుకుసంబంధించి వివరాలు.. మెదక్ జిల్లా రామాయంపేట్ మండల ఝాన్సీలింగాపూర్ గ్రామానికి చెందిన తుడుం రాకేశ్ 2021 ఆగస్టు 4న హత్యకు గురయ్యాడు. అతడి మృతదేహాన్ని బస్వాపూర్ గ్రామ శివారులో అక్కన్నపేటకు వెళ్లే రోడ్డు వద్ద గుర్తించారు. మృతుడి అన్న తుడుం రాజు భిక్కనూర్ పోలీసులకు ఫిర్యాదు చేయగా.. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో సాంకేతిక ఆధారాలతో మహ్మద్ ఇమ్రాన్ షరీఫ్‌ను నిందితుడిగా గుర్తించి అరెస్టు చేశారు. 2021 ఆగస్టు 4న రాకేశ్ తన మొబైల్‌ను అమ్మడానికి రామాయంపేట్‌లోని ఓ మొబైల్‌షాపునకు వెళ్లగా అక్కడ ఇమ్రాన్ షరీఫ్ పరిచయమయ్యాడు. బేరం చేసుకొని రాకేశ్ మొబైల్‌ను షరీఫ్ కొనుగోలు చేశాడు. ఈ క్రమంలో రాకేశ్‌కు చెందిన మోటర్ సైకిల్‌ను ఎలాగైనా సొంతం చేసుకోవాలనే దురుద్దేశంతో షరీఫ్ రాకేశ్‌కు మాయమాటలు చెప్పి మద్యం తాగుదామని బస్వాపూర్ శివారుకు తీసుకెళ్లాడు. అక్కడ మద్యమత్తులో ఉన్న రాకేశ్‌ను బండరాయితో కొట్టి హత్యచేశాడు. పోలీసులు కోర్టులో అభియోగ పత్రం దాఖలు చేశారు. సాక్షులను విచారించి, సాక్ష్యాధారాలను పరిశీలించిన కోర్టు.. నేరం రుజువుకావడంతో ముద్దాయికి జీవితఖైదుతో పాటు రూ. రెండువేల జరిమానా విధిస్తూ తీర్పు చెప్పినట్లు ఎస్సీ తెలిపారు. ఈ కేసును విచారించిన అప్పటి డీఎస్పీ లక్ష్మీనారాయణ, భిక్కనూర్ సీఐ రాజశేఖర్, ఎస్సై రాజు, ప్రస్తుత డీఎస్పీ నాగేశ్వర్‌రావు, భిక్కనూర్ సీఐ సంపత్‌కుమార్, ఎస్సై సాయికుమార్, పీపీలు కవితారెడ్డి, వసంత్‌కుమార్, సీడీవో రాజుగౌడ్, రాజశేఖర్‌గౌడ్, లైజనింగ్ ఆఫీసర్ మురళిని ఎస్సీ అభినందించారు.

విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలి

లింగంపేట, ఆగస్టు 5: పాఠశాల విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని మండల నోడల్ అధికారి షౌకత్ అలీ మధ్యాహ్న భోజన ఏజెన్సీ నిర్వాహకులకు సూచించారు. మండలంలోని ఐలాపూర్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలను సోమవారం ఆయన సందర్శించారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి, వంట గదిని శుభ్రంగా ఉంచాలని సూచించారు. పాఠశాల నిర్వహణ రికార్డులను పరిశీలించారు. పాఠశాలలో అమలు చేస్తున్న కార్యక్రమాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల అభ్యాసనా సామర్థ్యాలు పెంచాలని సూచించారు. ఆయన వెంట హెచ్ఎం దామోదర్, ఉపాధ్యాయులు పద్మ, శ్యామల తదితరులు ఉన్నారు.

చిన్న మొత్తాల పొదుపుపై అవగాహన

మాతుసంగెంలో అవగాహన కల్పిస్తున్న తపాలాశాఖ అధికారి

గాంధారి, ఆగస్టు 5: తపాలాశాఖ అందిస్తున్న సేవలను ఖాతాదారులు సద్వినియోగం చేసుకోవాలని తపాలశాఖ ఇన్‌స్పెక్టర్ సుజిత్ కుమార్ అన్నారు. డాక్ కమ్యూనిటీ అభివృద్ధి (డీసీడీపీ) కార్యక్రమంలో భాగంగా మండలంలోని మాతుసంగెంలో చిన్న మొత్తాల పొదుపుపై ఖాతాదారులకు సోమవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా తపాలాశాఖ సిబ్బంది ఇంటింటికీ తిరుగుతూ చిన్న మొత్తాల పొదుపు గురించి వివరించారు. తపాలాశాఖ అందిస్తున్న బీమా పాలసీలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో తపాలశాఖ అధికారి మహబూబ్ రెడ్డి, గాంధారి పోస్ట్ మాస్టర్ రవీందర్, పంచాయతీ కార్యదర్శి రోజా, తపాల సిబ్బంది నయీమొద్దీన్, అలేఖ్య, జనార్దన్, అంజాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్

CHANGE OF NAME
★I, CHINTALA RAJANI, H.No.9-41, Mamidipally, Armoor (D), Nzb. I Changed my surname as CHINTHALA RAJANI W/o.CHINTHALA ANIL GOUD
NTZ-340233

CHANGE OF NAME
★I, SAMARA LAKSMI BAI, R/o. H.No.9-74/3, Pipri, Armoor, Nizamabad, I have changed my Name/ Surname as SAMERA LAXMI
NTZ-340233

CHANGE OF NAME
★I, SAMARA GANGARAM, R/o. H.No.9-74/3, Pipri, Armoor, Nizamabad, I have changed my Name/ Surname as SAMERA GANGADHAR
NTZ-340233

WANTED
★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్ 6K. Ph: 9640258899 / 9640468899.
NT-325783

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల క్లాసిఫైడ్స్ 200/- మాత్రమే,
ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే
" పేరు మార్పిడి " ప్రకటన 4 లైన్లకు 250/-
ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే
GST వర్తించును
సెల్: 91827 77590

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

లింగంపేట, ఆగస్టు 5: నూతన చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ఏఎస్సై ప్రకాశ్ సూచించారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కళాబృందం ఆధ్వర్యంలో సోమవారం వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏఎస్సై మాట్లాడుతూ.. యువత చెడు వ్యసనాలకు బానిసై, జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. ఇటీవల సైబర్ నేరాలు పెరిగిపోతున్నట్లు తెలిపారు. గుర్తు తెలియని నంబర్ల నుంచి వచ్చే ఫోన్‌కాల్స్‌కు స్పందించవద్దని సూచించారు. మహిళలు, బాలికలు, యువతుల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన వారిపై పోలీసులకు సమాచారం అందించాలన్నారు. యువతులు, మహిళలు అత్యవసర సమయాల్లో టోల్‌ఫ్రీ 1930, 100, 108. 181 నంబర్లకు సమాచారం అందించాలని సూచించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నరేందర్, షీటీం సభ్యులు శ్రీనివాస్, సుప్రజ, రాజేందర్, రవితోపాటు కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన కల్పిస్తున్న షీటీం సభ్యులు

నేటి నుంచి ఉప్పల్‌వాయి రైల్వేగేట్ మూసివేత

రామారెడ్డి, ఆగస్టు 5: మండలంలోని ఉప్పల్‌వాయి రైల్వే గేట్‌కు మరమ్మతుల నేపథ్యంలో ఈ నెల 6 నుంచి 8వ తేదీ వరకు గేటు మూసివేయనున్నట్లు స్టేషన్ మాస్టర్ మహిపాల్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విషయాన్ని ప్రయాణికులు, వాహనదారులు గమనించాలని సూచించారు.

నాగిరెడ్డిపేటలో సీసీ కెమెరాలు ధ్వంసం

నాగిరెడ్డిపేట, ఆగస్టు 5: మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు ధ్వంసానికి గురయ్యాయి. ప్రధాన రహదారి, ప్రధానవీధుల్లో 12 సీసీ కెమెరాలను పోలీసులు ఏర్పాటు చేశారు. కొన్నిరోజులుగా మండల కేంద్రంలోని ప్రధాన కూడలితోపాటు పలుచోట్ల సీసీ కెమెరాలను ధ్వంసం చేస్తున్నారని పోలీసులు తెలిపారు. ధ్వంసానికి పాల్పడిన వారు దొంగలా లేక ఇసుకను అక్రమంగా రవాణా చేస్తున్నవారా అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు. సీసీ కెమెరాలను ధ్వంసం చేయడంతో రూ.లక్షకు పైగా నష్టం వాటిల్లినట్లు తెలిపారు.

నాగిరెడ్డిపేట ఎస్సైగా మల్లారెడ్డి

నాగిరెడ్డిపేట, ఆగస్టు5: నాగిరెడ్డిపేట ఎస్సైగా పోరెడ్డి మల్లారెడ్డి సోమవారం రాత్రి బాధ్యతలు స్వీకరించారు. మెదక్ జిల్లా చేగుంట పోలీస్‌స్టేషన్ ఎస్సై–2 గా పని చేసిన ఆయన బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఇక్కడ ఏడాది కాలం పాటు పని చేసిన ఎస్సై రాజు బదిలీపై మెదక్ జిల్లా వెల్దుర్తి పోలీస్‌స్టేషన్ వెళ్లారు.

పోచారం ప్రాజెక్టులోకి ఇన్‌ఫ్లో

నాగిరెడ్డిపేట, అగస్టు5: మండలంలోని పోచారం ప్రాజెక్టులోకి సోమవారం 14.7 ఫీట్లవరకు నీరు చేరినట్లు నీటి పారుదల శాఖ డీఈఈ వెంకటేశ్వర్లు తెలిపారు. ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటి మట్టం 20.6 అడుగులకు 14.7 ఫీట్ల నీరు వచ్చినట్లు చెప్పారు. వర్షాలు తగ్గు ముఖం పట్టడంతో.. ప్రాజెక్టు ఎగువ ప్రాంతం నుంచి కేవలం 200 క్యూసెక్కుల నీరు ప్రాజెక్టులోకి వస్తున్నట్లు చెప్పారు.

'పోచారం' నీరు ముందస్తుగా విడుదల చేయాలని వినతి

ఎల్లారెడ్డి రూరల్, ఆగస్టు 5: సమయానుకూలంగా వర్షాలు కురవకపోవడంతో రైతులు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని పోచారం ప్రాజెక్టు నీటిని ముందస్తుగా విడుదల చేయాలని స్థానిక నాయకులు ఇరిగేషన్ డీఈఈ వెంకటేశ్వర్లుకు సోమవారం వినతిపత్రం సమర్పించారు. సగం వరకు నాట్లు అయిపోయాయని, కొంత వరకు నాట్లు ఇంకా మిగిలిపోయాయని, ప్రస్తుతం రైతులకు నీటి అవసరం ఎక్కువగా ఉన్నదని తెలిపారు. పోచారం ప్రాజెక్టు నీటిని విడుదల చేసి రైతులకు ఆదుకోవాలని కోరారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో నాయకులు నునుగొండ శ్రీనివాస్, భూంగారి రాము, శ్రావణ్‌కుమార్, మంచిర్యాల విద్యాసాగర్ ఉన్నారు.

ద్విచక్రవాహనం ఢీ కొని వృద్ధురాలి మృతి

లింగంపేట, ఆగస్టు 5: మండల కేంద్రంలో సోమవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో రెడ్డిగారి చిన్నమ్మ (65) మృతి చెందినట్లు ఎస్సై చైతన్యకుమార్ రెడ్డి తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం..తాడ్వాయి మండలం కన్‌కల్ గ్రామానికి చెందిన సరసని సుజాత మండల కేంద్రంలోని ఓ ప్రైవేటు దవాఖానలో చికిత్స పొందుతోంది. సదాశివనగర్ మండలంలోని ధర్మారావుపేట గ్రామానికి చెందిన చిన్నమ్మ దవాఖానలో ఉన్న తన కూతురును చూడడానికి లింగంపేటకు వచ్చింది. దవాఖానకు ఎదురుగా ఉన్న ఓ టీపాయింట్ నుంచి చాయి తీసుకెళ్లడానికి రోడ్డు దాటి వెళ్తుండగా.. అదే సమయంలో అతి వేగంగా వస్తున్న మండల కేంద్రానికి చెందిన మక్కల అనిల్ అనే యువకుడు తన ద్విచక్రవాహనంతో చిన్నమ్మను ఢీకొట్టాడు. దీంతో ఆమె తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందింది. ప్రమాదానికి కారణమైన యువకుడు పరారయ్యాడు. ఎస్సై ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఎల్లారెడ్డి ప్రభుత్వ దవాఖానకు తరలించారు. చిన్నమ్మ కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

మాగిలో నీటి సమస్య పరిష్కారం

నిజాంసాగర్, ఆగస్టు 5:మండలంలోని మాగి గ్రామంలో నెలకొన్న నీటి సమస్యపై స్థానిక కాంగ్రెస్ నాయకులు జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు దృష్టికి తీసుకెళ్లగా.. స్పందించిన ఎమ్మెల్యే రెండు బోర్లు, మోటర్లు మంజూరుచేశారు. దీంతో సోమవారం గ్రామంలోని పాత ఎస్సీ కాలనీ, నాగుల దేవతల వద్ద పూజ చేసి బోరు మోటరు ప్రారంభించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు చీకొటి మనోజ్ కుమార్,గుర్రపు శ్రీనివాస్, వెంకటేశం, జగన్, నారాయణ, సాయిలు, కుర్మ సాయిలు,లింగమయ్య, రాజు, మామిడ్ల పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థి కుటుంబానికి అండగా ఉంటాం

ప్రీతమ్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న రిజిస్ట్రార్, అధ్యాపకులు

భిక్కనూరు, ఆగస్టు 5 : టీయూ సౌత్ క్యాంపస్ విద్యార్థి ప్రీతం ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విషయం తెలిసిందే. సౌత్ క్యాంపస్‌లో సోమవారం సంతాప సభ నిర్వహించారు. ప్రొఫెసర్ రిజిస్ట్రార్ యాదగిరి, ప్రొఫెసర్ అరుణ, అధ్యాపకులు, విద్యార్థులు ప్రీతమ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సంర్భంగా రిజిస్ట్రార్ మాట్లాడుతూ.. విద్యార్థి కుటుంబానికి అండగా నిలుస్తామని అన్నారు. కార్యక్రమంలో సౌత్ క్యాంపస్ ప్రిన్సిపాల్ సుధాకర్‌గౌడ్, కార్యక్రమంలో సౌత్ క్యాంపస్ వైస్ ప్రిన్సిపాల్ రాజేశ్వరి, అధ్యాపకులు లలిత, ప్రతిజ్ఞ, హరిత, అంజయ్య, వీరభద్రం, సౌత్ క్యాంపస్ పూర్వ విద్యార్థులు వంగ రాహుల్, వార్డెన్ యాలాద్రి, సునీత, ఏపీఆర్ వో సరిత తదితరులు పాల్గొన్నారు.

9న రేషన్‌డీలర్ల భర్తీకి రాతపరీక్ష

ఎల్లారెడ్డి రూరల్, ఆగస్టు 5: ఎల్లారెడ్డి రెవెన్యూ డివిజన్‌లో ఖాళీగా ఉన్న రేషన్‌షాపులకు డీలర్లను నియమించేందుకు ఈ నెల 9వ తేదీన రాత పరీక్ష నిర్వహించనున్నట్లు ఆర్డీవో మన్నె ప్రభాకర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎల్లారెడ్డిలో 2, లింగంపేట్‌లో 1, నాగిరెడ్డిపేట్‌లో 5 స్థానాలు ఖాళీగా ఉండగా.. 72 దరఖాస్తులు వచ్చినట్లు పేర్కొన్నారు. ఇందులో ఐదు దరఖాస్తులను తిరస్కరించగా 67మంది దరఖాస్తుదారులకు ఉదయం 11 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఎల్లారెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రాత పరీక్ష నిర్వహిస్తామని వివరించారు. పరీక్షలో ఉత్తీర్ణులైన వారికి మౌఖిక పరీక్ష నిర్వహించి, ఎంపిక చేస్తామని ఆర్డీవో తెలిపారు.

బదిలీపై వెళ్తున్న ఉద్యోగికి సన్మానం

మద్నూర్, ఆగస్టు 5: బదిలీపై వెళ్తున్న రెవెన్యూ ఉద్యోగి చంద్రశేఖర్‌ను తహసీల్దార్ ముజీబ్ సోమవారం సన్మానించారు. తహసీల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ విజయ్, గిర్దావర్ శంకర్, సిబ్బంది రవికుమార్, బాలరాజు, సతీశ్‌గౌడ్, కావేరి, హన్మాండ్లు, రాజేశ్వర్, నర్సింహులు, ముస్తఫా తదితరులు పాల్గొన్నారు.

55 ఏండ్లు నిండిన కార్మికులకు పింఛన్ ఇవ్వాలి

ఎల్లారెడ్డి రూరల